క్లుప్తంగా

రోడ్డు విస్తరణ పనులు సక్రమంగా చేపట్టాలి



నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలో రోడ్డు వెడల్పు పనులను సక్రమంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కలెక్టర్‌ను కోరారు. రోడ్డు పనుల్లో భాగంగా దర్గాను తొలగించాలని కోరుతూ మంగళవారం వారు కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతుకు వినతిపత్రం అందజేశారు. దర్గాను తొలగించకుండా అసంపూర్తి పనులు చేయడం వల్ల గ్రామస్తులు, రాంనగర్ కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. మాజీ సర్పంచ్ నాగలింగం, మంద నడ్పి సాయన్న, నాయకులు వీరేశం, పెయింటర్ రాజు, అరుట్ల రమేష్, హన్మండ్లు, గంగాదర్, నాగతారక్, మెకానిక్ శ్రీను, కావేరి గంగాధర్, శ్రీకాంత్, కస్తూరి గంగాదర్, ప్రభాకర్ ఉన్నారు.

టీఎన్జీవో సభ్యత్వ నమోదు



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం టీఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యాక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ప్రభుత్వ ఉద్యోగులు తీసుకున్న సభ్యత్వ నమోదు రసీదులను అందజేశారు. ఉద్యోగులకు సభ్యత్వ ప్రాముఖ్యతను వివరించారు. టీఎన్జీవోస్ సభ్యులు శశికాంత్‌రెడ్డి, విశాల్, శేఖర్, వసుధాం, సాయికుమార్, శేఖర్, దత్తరెడ్డి, మోహన్, దిలీప్, నాగరాజు, చక్రధర్, నర్సయ్య, యోగేందర్, రాజేష్‌లు పాల్గొన్నారు.

క్వారీ అనుమతులపై అభిప్రాయ సేకరణ



నవీపేట: మండలంలోని బినోల శివారులో మెస్సర్స్ జీయో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్వారీ అనుమతుల కోసం అడిషనల్ కలెక్టర్ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానికుల నుంచి అభిప్రాయాలను సేకరించారు. భారీ పోలీస్ బందోబస్తు నడుమ గ్రామస్థుల ఆధ్వర్యంలో పగడ్బందీగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. క్వారీ నిర్వహణపై ఎలాంటి అడ్డంకులు, ఇబ్బందులు లేవని గ్రామస్తులు అధికారులకు వివరించారు. కాలుష్య నియంత్రణ శాఖ ఎక్జిక్యూటీవ్ ఇంజనీర్ లక్ష్మన్ ప్రసాద్, నిజామాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జంగిరి రాంచంధర్, క్వారీ యజమాని సుధాకర్‌రెడ్డి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ సర్వేను రేవంత్ వ్యతిరేకించలేదు

వేల్పూర్: బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన ఒక్క రోజు సర్వేను మాత్రమే రేవంత్‌రెడ్డి వ్యతిరేకించారని, సర్వేను పూర్తిగా వద్దనలేదని వేల్పూర్ ఏఎంసీ వైస్‌చైర్మన్ గడ్డం నర్సారెడ్డి అన్నారు. వేల్పూర్‌లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ సర్వే కోసం ప్రపంచంలో ఎక్కడున్నా ఒక్కరోజులో రావాలని ప్రజలను ఇబ్బంది పెట్టడాన్ని రేవంత్‌రెడ్డి తప్పుపట్టారన్నారు. కాంగ్రెస్ సర్వేపై రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి డిమాండ్ చేయడం తగదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎట్టిపరిస్థితుల్లో సంక్షేమ పథకాలు తొలగించదని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు రమేశ్, మహేందర్, సాయికృష్ణ పాల్గొన్నారు.

బీజేపీలో పలువురి చేరిక



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్‌కు చెందిన పద్మశాలి సంఘం సభ్యులు మంగళవారం బీజేపీలో చేరారు. అంకాపూర్ గ్రామంలో మంగళవారం ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి వారికి బీజేపీ కండువాలు వేసి, పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు మ్యాక మోహన్‌దాస్, వివేక్, నూకల నారాయణ, బండి అనంత రావు, రుద్ర రాజేశ్వర్, గణపతి, శ్రీనివాస్, నాగేశ్వర్, విఠల్, లింగోజి, గణేష్ తదితరులు ఉన్నారు.

'బడిలో స్వయం పరిపాలన'



వేల్పూర్: మండలంలోని పడగల్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తమ సహచర విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం విద్యార్థులను హెచ్‌ఎం రాంచందర్, ఉపాధ్యాయులు అభినందించారు.

ఎల్‌వోసీ అందజేత

మాక్లూర్: మండలంలోని మాదాపూర్‌కు చెందిన సాదుల లతకు వైద్య చికిత్స కోసం ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి రూ.5 లక్షల ఎల్‌వో సీ ఇవ్వగా మంగళవారం బీజేపీ నాయకులు సురేష్‌నాయక్, గంగోనే సంతోష్‌లు బాధితురాలి భర్త ధర్మపురికి అందజేశారు.

దేశానికి పవిత్ర గ్రంథం రాజ్యాంగం

సాక్షి నెట్‌వర్క్: మన దేశానికి రాజ్యాంగం పవిత్రమైన గ్రంథం లాంటిదని పలువురు వక్తలు అన్నారు. ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో మంగళవారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాల్లో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు సిబ్బందితో రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ... 1949 నవంబర్ 26న రాజ్యాంగం ఆమోదం పొందిందని, 1950 జనవరి 26 నుంచి అమలులోకి వచ్చిందని వివరించారు. రాజ్యాంగ నిర్మాణంలో కృషి చేసిన మహనీయుల త్యాగాలను కొనియాడారు. అలాగే ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులకు పలు క్రీడాపోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు.



ఆలూర్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు







ఆర్మూర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న బీజేపీ నాయకులు.. కమ్మర్‌పల్లిలో నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు, అధికారులు.. చందూరులో..



సాలూర మండల కేంద్రంలో..



నందిపేట పాలిటెక్నిక్ కళాశాలలో..



వేల్పూర్‌లో..





ఆర్మూర్‌లో సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న మున్సిపల్ కమిషనర్ రాజు.. ఆర్మూర్ పట్టణంలో..



బోధన్‌లో మాట్లాడుతున్న జడ్జి రవికుమార్

రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యం



లక్ష్మీపూర్ క్యాంపులో రోడ్డు పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి



వర్నిలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

- ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి
- పలు గ్రామాల్లో రోడ్డు పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

రుద్రూర్/పోతంగల్/వర్ని: రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మంగళవారం ఆయన రుద్రూర్ మండలం లక్ష్మీపూర్ క్యాంపు నుంచి అక్బర్‌నగర్ వరకు, పోతంగల్ మండలం టాక్లీ నుంచి సాలంపాడ్ వరకు వేసే రోడ్డు పనులకు భూమిపూజ చేశారు. వర్ని మండలం ఏడిప్పల్ తండాలో సీసీ రోడ్డు పనులకు శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా పోచారం మాట్లాడుతూ.. బాన్సువాడ నియోజకవర్గంలో లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించారని, వీటికి బోనస్ రూ. 50కోట్లు వస్తాయని వెల్లడించారు. బాన్సువాడ నియోజకవర్గంలో రోడ్ల బాగుకు ప్రభుత్వం రూ. 15కోట్లు మంజూరు చేయగా, రెండు చోట్ల మెటల్ రోడ్లకు రూ. రెండున్నర కోట్ల నిధులు కేటాయించినట్లు వివరించారు. సొంత స్థలం ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి రూ.5లక్షలు ఇస్తుందన్నారు. జాకోరచందూర్, చింతకుంట లిఫ్ట్ ఇరిగేషన్ల పనులు వచ్చే ఖరీఫ్ నాటికి పూర్తవుతాయని, లిఫ్ట్ ఇరిగేషన్ల ద్వారా వేయి ఎకరాలకు సాగునీరు అందించనున్నట్లు వెల్లడించారు. సిద్దాపూర్ రిజర్వాయర్ పనులు త్వరలో పూర్తికానున్నాయని రిజర్వాయర్ లో భూములు కోల్పోతున్న వారికి పరిహారంగా భూములను ఇప్పించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, తహసీల్దార్ గంగాధర్, మల్లయ్య, తారాబాయి, మార్కెట్ కమిటి చైర్మన్లు సురేష్ బాబా, హన్మంతు, ఎంపీడీవోలు సురేష్ బాబు, శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు నరోజి గంగారాం, పుప్పాల శంకర్, తోట అరుణ్ కుమార్, పత్తి లక్ష్మణ్, పత్తి రాము, తోట సంగయ్య, రాజిరెడ్డి, వీర్రాజు, గోపాల్, గిరి పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

వర్ని: బాన్సువాడ నియోజకవర్గంలో లక్ష మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి, రైతులకు బోనస్ రూపంలో రూ.50కోట్ల బోనస్ చెల్లించినట్లు రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు వెల్లడించారు. ఈమేరకు వర్ని మండల కేంద్రంలో మంగళవారం ఆయన, ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డితో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫుడ్‌సైన్స్ కళాశాలలో పనుల ప్రారంభం

రుద్రూర్: మండలంలోని ఫుడ్ సైన్స్ టెక్నాలజీ కళాశాలలో మంగళవారం ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టే పనులను రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. కళాశాల సమస్యలను డీన్ కల్పన ఎమ్మెల్యేకు వివరించారు.

విద్యారంగంపై ప్రభుత్వ ప్రత్యేక శ్రద్ధ

- బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి
- పలు గ్రామాల్లో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



మోకన్‌పల్లి కేజీబీవీలో అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

ఎడపల్లి/నవీపేట: రాష్ట్రంలో విద్యారంగంపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. నవీపేట ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రహరీ నిర్మాణం కోసం, నవీపేట మండలంలోని కమాలాపూర్‌లో రోడ్డు పనులు, మోకన్‌పల్లి కేజీబీవీలో అదనపు గదుల నిర్మాణ పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపనలు చేశారు. అలాగే ఎడపల్లి మండలంలోని బాపూనగర్, ఎమ్మెస్సీ ఫారం గ్రామాలలో మట్టి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిరుపేద విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. వచ్చే ఏడాది నుంచి అర్హులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామన్నారు. బోధన్ ప్రాంతంలో చెరుకు పంట పండించేందుకు రైతులు ముందుకు రావాలన్నారు. పొలాలకు వెళ్లే దారులకు రోడ్లు మంజూర చేస్తామన్నారు. ఎడపల్లి తహసీల్దార్ ధన్వాల్ ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని పలు గ్రామాల రైతులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. దీనిపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేస్తూ బాధితులు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి, నిజామాబాద్ ఏఎంసీ వైస్ చైర్మన్ జంగిరి రాంచందర్, డీఈవో అశోక్, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ అంజన, నాయకులు నగేష్‌రెడ్డి, పులి శ్రీనివాస్, శ్రీనివాస్‌గౌడ్, రాజేంద్రకుమార్‌గౌడ్, గోవర్ధన్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, సాయరెడ్డి, గోపాల్, నవీన్‌రాజ్, కోటిరెడ్డి, గౌరురాజు, ఈరంటి లింగం, విజయ్ కుమార్, ఎల్లయ్య యాదవ్, భాస్కర్ రెడ్డి, సాయికుమార్, జక్కం బాల్ లింగం, చేపూరి కిషోర్, బిల్లా రామ్మోహన్, లక్ష్మణ్, రవికుమార్, బాలా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



నందిపేటలో విద్యార్థులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్



పోతంగల్ మండలంలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న అధికారులు



వేల్పూర్‌లో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

- అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్
- ప్రభుత్వ హాస్టల్స్, స్కూల్స్‌ను తనిఖీ చేసిన అధికారులు

నందిపేట్/ఆర్మూర్‌టౌన్/వేల్పూర్/రుద్రూర్: విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ సూచించారు. నందిపేట మండలంలోని అయిలాపూర్ సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని, నందిపేట కేజీబీవీ పాఠశాలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ భోజన సదుపాయాల గురించి తెలుసుకున్నారు. ఆర్మూర్‌లోని మోడల్ స్కూల్, చిమన్‌పల్లి రెసిడెన్షియల్ స్కూల్‌ను ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు పరిశీలించారు. విద్యార్థులకు పెరిగిన ధరల ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. వేల్పూర్‌లోని ఎస్సీ, బీసీ హాస్టళ్లను మండల పీహెచ్‌సీ వైద్యులు శరత్‌చంద్ర, వీణ తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పోతంగల్ మండలం రాంగంగానగర్, టాక్లీ ప్రాథమిక పాఠశాలలను ఎంఈవో శంకర్, ఎంపీవో చందర్ తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

ఘనంగా ప్రజాపాలన వేడుకలు



రెంజల్/బాల్కొండ: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా మంగళవారం ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో ప్రజాపాలన విజయోత్సవ వేడుకలను పార్టీ శ్రేణులు, అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రెంజల్ మండల కేంద్రంలో ఎంపీడీవో వెంకటేశ్‌జాదవ్ ఉపాధి పనులను ప్రారంభించారు. బాల్కొండ మండల కేంద్రంతో పాటు, కిసాన్‌నగర్, ముప్కాల్ మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర సహకార సంస్థ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి ప్రారంభించారు. మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. బోధన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుర్మె శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు ఇందిరారెడ్డి, ఆసాని వేణు, సగ్గు వెంకటి, వెంకటేశ్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్‌రావ్, ఏపీవో రమణ, ఫీల్డ్ అసిస్టెంట్ శోభన్‌లతో పాటు కూలీలు పాల్గొన్నారు.



మాలల సింహగర్జనకు తరలిరావాలి

నందిపేట్/బోధన్/వేల్పూర్: హైదరాబాద్‌లో డిసెంబర్ 1న మాల మహానాడు ఆధ్వర్యంలో నిర్వహించనున్న మాలల సింహగర్జన సభకు మాలలందరూ తరలిరావాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి, మాల మహానాడు నాయకులు కోరారు. ఈమేరకు మంగళశారం వారు నందిపేట, సాలూర, వేల్పూర్ మండలాల్లో సభకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. నాయకులు అంగరి ప్రదీప్, కోమన్‌పల్లి రాజన్న, బోర్రొల్ల సురేష్, సుంకరి నాగరాజ్, బంటు రాజేశ్వర్, ఎర్రటి మోహన్, మాయాపూర్ జీవన్, వెల్మల్ జాన్, ద్యావతి మురళి, రవి, అశోక్, భూమేష్, విష్ణు, రాజేందర్, రాహుల్ లక్ష్మణ్, సరిడే యాదు, కృపాల్, సదానందం, విజయనంద్, సురేష్, సిరిల్ రావు, పద్మారావు, రవి తదితరులు పాల్గొన్నారు.

పదవులు అవసరం లేదు.. అభివృద్ధే ముఖ్యం



మాందాపూర్‌లో జీపీ భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న వినయ్‌రెడ్డి



వినయ్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న నందిపేట నాయకులు

మాక్లూర్/నందిపేట్/పెర్కిట్: అభివృద్ధి చేయాలంటే పదవులు అవసరం లేదని, నియోజకవర్గ ప్రజలకు మంచి జరుగుతుందా లేదా అనేదే ముఖ్యమని కాంగ్రెస్‌పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్‌రెడ్డి అన్నారు. గ్రామాల్లో చేయాల్సిన అభివృద్ధి పనులేమిటో మా దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగిన నిధులు మంజూరు చేయించి, పనులు పూర్తి చేయిస్తామని అన్నారు. మాక్లూర్ మండలంలోని మాందాపూర్‌లో నూతన పంచాయతీ భవన నిర్మాణం కోసం ఆయన మంగళవారం భూమిపూజ చేశారు. అంతకుముందు గుత్ప, కల్లెడి ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి సమస్యలను ఆయా ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొత్తపల్లి, బొంకన్‌పల్లి, మాదాపూర్, దుర్గానగర్‌కింది తండాలలో పర్యటించి పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఆలూర్ మండల కేంద్రానికి చెందిన గుండా మల్లేష్ ఇటీవల వైద్య చికిత్స చేయించుకోగా సీఎంఆర్‌ఎఫ్ చెక్కును పొద్దుటూరి వినయ్‌రెడ్డి బాధిత కుటుంబానికి అందజేశారు. ఆర్మూర్ నియోజకవర్గానికి మంజూరైన ఇంటిగ్రేటెడ్ పాఠశాలను నందిపేటలో ఏర్పాటు చేయాలని కోరుతూ మండలానికి చెందిన నాయకులు వినయరెడ్డికి వినతిపత్రం అందజేశారు. నాయకులు రవిప్రకాష్, ముక్కెర విజయ్, మంద మహిపాల్, దేగ పోశెట్టి, గంగాధర్‌గౌడ్, పురుషోత్తం, వెంకటేశ్వర్‌రావు, మల్లా రెడ్డి, నవనీత్, నారాయణ, ఎర్రం మురళి, మచ్చర్ల చిన్నసాయిలు, మచ్చర్ల సాగర్, సాంబారు నారాయణ, ఎర్రం నడ్పి ముత్యం, కొండాపురం నర్సయ్య పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 -	మందిర (తెలుగు)-10.30 దేవకి నందన వాసుదేవ (తెలుగు)-1.15 7.30 జిబ్రా(తెలుగు)-4.05 10.25
స్కీన్-3 -	మెకానిక్‌రాకీ(తెలుగు)-12.15 6.45 10.00 లక్కీ భాస్కర్(తెలుగు)-3.30
స్కీన్-4 -	అమరన్(తెలుగు)-11.35 6.20 మెకానిక్‌రాకీ(తెలుగు)-3.05 లక్కీభాస్కర్(తెలుగు)-9.50

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	అమరన్ -10.30 4.25 10.30 లక్కీ భాస్కర్(తెలుగు)-1.30 7.40
స్క్రీన్-3	కంగువ(2డీ-తెలుగు)-10.30 4.30 10.40 అమరన్ -1.30 7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	కంగువ 3డీ తెలుగు-11.50 3.15 6.40 10.10
స్క్రీన్-2	గ్లాడియేటర్-2 (తెలుగు)-12.10 మట్కా(తెలుగు)-3.35 7.00 క(తెలుగు)-10.25
స్క్రీన్-3	అమరన్(తెలుగు)- 11.45 3.15 6.50 లక్కీ భాస్కర్(తెలుగు)-10.25
స్క్రీన్ -4	క(తెలుగు)-1.00 లక్కీ భాస్కర్(తెలుగు)-4.15 గ్లాడియేటర్(తెలుగు)- 7.30 అమరన్(తెలుగు)- 10.45
లలితామహల్	దేవర పార్ట్-1 (తెలుగు)
దేవి	మట్కా (తెలుగు)
నటరాజ్	అమరన్ (తెలుగు)
విజయ్	కంగువ 3డీ (తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	77,300	వెండి(కిలో)	94,000
22 క్యారెట్స్	71,317		

- నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

సంక్షిప్తం

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

నందిపేట్(ఆర్మూర్): మండలంలోని శాపూర్ గ్రామంలో మంగళవారం రైతులతో కలిసి కాంగ్రెస్ నాయకులు సీం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీతో పాటు సన్నాలకు బోనస్ ఇచ్చి హామీలను నెరవేర్చడంతో పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. నాయకులు నీరడి సంతోష్, రైతులు పాల్గొన్నారు.

ఆర్మూర్ ఎమ్మెల్యే చిత్రపటానికి..

పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయించినందుకు కృతజ్ఞతగా ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. నాయకులు కొత్తూరు గిరీష్, నూతుల శ్రీనివాస్‌రెడ్డి, ప్రళయ్ తేజ, నడిసరం మల్లయ్య, లోక రాంరెడ్డి, అర్ష హరీష్, బాస సురేష్ పాల్గొన్నారు.

నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ

నందిపేట్(ఆర్మూర్): మండలకేంద్రంలో మంగళవారం నందిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షుడు శౌరిబాబు, కార్యదర్శి గోపినాథ్, సభ్యులు నర్సయ్య, బద్దం సాయరెడ్డి, వి.సురేష్, జనార్దన్ ఉన్నారు.

జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ

నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలోని హోలి ట్రినిటీ పాఠశాలకు చెందిన ఎస్‌కే అర్సలాన్ జిల్లాస్థాయి అథ్లెటిక్ పోటీల్లో ప్రతిభ కనబరిచి మూడోస్థానం సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ ప్రేమ్‌సాగర్ తెలిపారు. ఈసందర్భంగా అర్సలాన్‌తో పాటు పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను ప్రిన్సిపాల్ ఉజ్వల, అకాడమిక్ డైరెక్టర్ వైజయంతి, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

ఎమ్మెల్సీ కవితను కలిసిన నాయకులు

రెంజల్(బోధన్): హైదరాబాద్‌లోని ఎమ్మెల్సీ కవిత నివాసంలో మంగళవారం ఆమెను మండల బీఆర్‌ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి, సన్మానించారు. ఆర్‌ఎస్‌ఎస్ మాజీ మండల కన్వీనర్ కాశం సాయిలు, తాడ్‌బిలోలి మాజీ సర్పంచ్ తెలంగాణ శంకర్, బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు తిరుపతి రాము ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

బాల్కొండ: ముప్కాల్ మండలం నాగంపేట్ గ్రామానికి చెందిన పలువురు బాధిత కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మంగళవారం స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు పంపిణీ చేశారు. బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పశువుల పాక పనులు ప్రారంభం

వేల్పూర్: మండలంలోని కొత్తపల్లి ఎస్, వాడి గ్రామాలలో పశువుల పాక, ఆర్‌సీపీ నిర్మాణ పనులను వేల్పూర్ మార్కెట్ కమిటివైస్ చైర్మన్ గడ్డం నర్సారెడ్డి అధికారులతో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఎంపీడీవో బాలకిషన్, ఏపీవో అశోక్, కాంగ్రెస్ నాయకులు రమేశ్, మహేందర్, సాయికృష్ణ, అశోక్, నర్సయ్య పాల్గొన్నారు.

వేసెక్టమీ పక్షోత్సవాలను విజయవంతం చేయాలి

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని ఏరియా ఆస్పత్రి లో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వేసెక్టమి పక్షోత్సవాలను విజయవంతం చేయాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో రమేష్ అన్నారు. ఆస్పత్రిలో మంగళవారం ఆయన డివిజన్‌స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి, మాట్లాడారు. నవంబర్ 28 నుంచి డిసెంబర్ 4 వరకు పురుషులకు కుటుంబ నియంత్రణ కోసం వేసెక్టమి శిబిరాలను నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో వైద్యశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.